జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 25 | మార్చి, 2025 | పేజీలు 6

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జాతి) :** ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం టేకులపల్లి కేసీఆర్ టవర్స్ కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్ లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం – మిగతా 2లో

# రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతున్న కాంగ్రెస్



### ప్రాజెక్టు పూర్తికి 3000 కోట్లు అవసరం ఉండగా మొదటి విడత బడ్జెట్లో 771 కోట్లు, రెండో బడ్జెట్లో 699 కోట్ల కేటాయింపే

### అరకొర నిధుల బడ్జెట్ కేటాయింపుతో పూర్తికాని ప్రాజెక్ట్

### సీతారామ ప్రాజెక్టును సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూటికి నూరు శాతం వరకు పనులు పూర్తి అయినాయని, కాంగ్రెస్ గవర్నమెట్లో ప్రాజెక్టు పనులు 10 శాతం కూడా పూర్తి కాలేదని, నిధుల కేటాయింపులో జాప్యంతో గుత్తేదారులు కూడా ముందుకు రావడం లేదని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి విమర్శించారు..సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో వినోబా నగర్ సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్ పెండింగ్ పనులు పరిస్థితిని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.. అక్కడ ఉన్న స్థానిక రైతులతో చర్చించి రైతులకు జరుగుతున్న నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆనాడు తమ సీఎం కేసీఆర్ ఇక్కడకు వచ్చి సీతారామ ప్రాజెక్టు పనులను శంకుస్థాపన చేస్తే.. రైతులకు నష్టం కలిగేలా వ్యవహరిస్తూ.. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని అమే ఆరోపించారు.. సంబంధితశాఖ మంత్రి వచ్చే సీజన్ కి నీళ్ళు అందిస్తామని చెప్పి కల్లబొల్లి కబుర్లతో హామీలు ఇచ్చి నిర్మాణాత్మక చర్యలకు పూనుకోలేదని విమర్శించారు గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసవి కాలంలో కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఎస్సారెస్పీ ద్వారా పాలేరు జలాశయాన్ని ఎస్ ఆర్ ఎస్ పి నీటితో నింపి తాగు, సాగునీరు పుష్కలంగా అందించిన ఘనత బి.ఆర్.ఎస్. దేనని అమే ఉద్ఘాటించారు. మండుటెండలో కూడా పొలాలన్నీ.. పచ్చగా కళకళలాడాయని, చెరువులు – మిగతా 4లో



# సార్‌కు.. థ్యాంక్యూ.

### చేగొమ్మ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి

### దయాకర్ రెడ్డిని ఘన సన్మానించిన చేగొమ్మ గ్రామ కాంగ్రెస్ నేతలు

**కూసుమంచి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామాభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. చేగొమ్మ గ్రామానికి రెండు బీటీ రోడ్లు, కొన్ని సీసీ రోడ్లను మంజూరు చేశారు. దీంతో చేగొమ్మ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం క్యాంపు కార్యాలయంకు వెళ్ళి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, నేలకొండపల్లి నెలకొండ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి ఖమం క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండపర్తి సురేష్ మాట్లాడుతు దశాబ్దాల నుండి చేగొమ్మ గ్రామం నుండి కొండాపురం గ్రామం వరకు వెళ్లే రహదారి లేక ప్రజలు,రైతులు నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారని, అదేవిధంగా చేగొమ్మ నుండి – మిగతా 6లో

# పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

## అధికారులకు కార్పొరేషన్ కమిషనర్ ఆదేశం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కమిషనర్ సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని టాక్స్ కలెక్షన్ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లను సందర్శించారు. ఇంకా 7 రోజుల మాత్రమే మిగిలి ఉన్నందున, టాక్స్ వసూలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్ కలెక్టర్లు మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు (ఆర్ఐలు) ఉదయం 8 గంటల లోపు ఫీల్డ్‌లోకి వెళ్లి, ప్రతి ఇంటికి వెళ్లి కట్టవలసిన టాక్స్ వివరాలను ప్రజలకు తెలియజేస్తూ వసూలు చేయాలని సూచించారు. అలాగే, కమర్షియల్ ఏరియాల్లో ఉదయం నుంచే టాక్స్ కలెక్షన్ చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులు నివసించే ప్రాంతాల్లో ఉదయం మరియు సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా కలెక్షన్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. కమర్షియల్ బిల్డింగ్‌లకు రెడ్ నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువులోపు టాక్స్ చెల్లించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫంక్షన్ హాల్స్, షాపింగ్ మాల్స్, హోటల్స్, మూవీ థియేటర్స్ వంటి వాణిజ్య సంస్థలు టాక్స్ చెల్లించాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ ఉంటే వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. టాక్స్ కలెక్షన్ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లలోనే కాకుండా, అధికారులు స్వయంగా డివిజన్లలో తిరుగుతూ కలెక్షన్ చేపట్టాలని కమిషనర్ సూచించారు.



## హెల్త్ క్లినిక్ రూమ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్ రూమ్ ను కాంతివంతంగా, అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్‌లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్లినిక్ రూమ్ లో అవసరమైన సెల్ఫ్ లు, కుర్చీలు, ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర పాలిటెక్నిక్కు ల్యాబ్ పరికరాలను అందజేసిన యస్.బి.ఐ.టి. అటానమస్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** సోమవారం మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ కె. సాంబశివరావు మాట్లాడుతూ మెకానికల్ విభాగానికి చెందిన సుమారు 10 లక్షల విలువైన ల్యాబ్ సామాగ్రితో పాటు మిషనరీని యస్.బి.ఐ.టి. అటానమస్ యాజమాన్యం మా కళాశాల విద్యార్థులకు అందజేశారని, దీనికి మా విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బంది యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలకు విచ్చేసి కళాశాల ఛైర్మన్ కృష్ణ కు మెమెంటోతో పాటు ప్రశంశా పత్రంతో సత్కరించి ధన్యవాధాలు తెలిపారు. సాంకేతిక శాఖ కమీషనర్ మరియు స్టేట్ టెక్నికల్ బోర్డ్ అనుమతితో ఈ మిషనరీ తమ కళాశాలకు తరలించారని ఆయన తెలిపారు. యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మట్లాడుతూ మెకానికల్ డిపార్ట్మెంట్ను ఉపసంహరించు కున్నందున ఎంతో విలువైన ల్యాబ్ పరికరములు మరియు విషనరీ నిరుపయోగంగా ఉన్నాయని వాటిని ఇతర విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండటానికి మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అందజేశామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సుకు దోహదపడే మిషనరీని పాలిటెక్నిక్ కళాశాలకు అందజేయడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## సామాజిక సేవ కార్యకర్త శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రధానం

### పాండిచ్చేరిలో అవార్డు అందుకున్న ఎన్జీవో శ్రీనివాస్

**తల్లాడ, మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నానుగూడెం గ్రామ నివాసి, సామాజిక కార్యకర్త, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ప్రధాని చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రా పాలిత ప్రాంతం తమిళనాడు పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ ఇంటర్ నేషనల్ ఫెస్ కౌన్సిల్ వారి ఆధ్వర్య%శీ%లో సంస్థ ఛైర్మెన్ శ్రీనివాస్ ని తమిళనాడు ముఖ్య మంత్రీ స్టాలిన్ తమ్ముడు దేవేందర్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేసినారు. యునైటెడ్ నేషన్ సంస్థ యాజమాన్యం కరస్పాండెంట్ గోబిఘున స్వాగతం సన్మాన సత్కారం చేసి సామాజిక కార్యకర్తల సేవలు కొనియాడారు. ఇటువంటి సామాజిక కార్యకర్తలకూ మా చేయూత ఎల్లవేళలా ఉంటుంది అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి కన్నన్, డా,,జేయ ప్రభు రాజేంద్రన్, డా,జీ,గణేషన్,డా,,బీ, అంబికా నజారేత్,డా,,ప్రో, చల్లందు రాయ్,డా,డీ,లక్ష్మి కాంతన్,డా,యమ్,కథిరి వేర్,ఉన్నం జ్ఞాన సుందరీ దేవి,ఆంధ్రా సీతక్క,యు వీ రత్నం, కే,రాధ కృష్ణమూర్తి, వకల దేవీ,ఆంజనేయులు, మురళీ మోహన్,రామాదేవీ, మౌనిక, జ్యోతి, విజయ్ కుమార్,బాల కృష్ణ పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**తల్లాడ, మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా 12769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలుఅన్నిటినివెంటనే చెల్లించాలని టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు. డి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతోఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న సిబ్బంది సమస్యలు పట్టవా అని అన్నారు. గ్రీన్ ఛానల్ పేరుతో సిబ్బంది వివరాలన్నీ తీసుకొని నాలుగు నెలలు గడిచిన నేటికీ వారి వేతనాలు అందడం లేదని అన్నారు. పేద దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన కార్మికులు నాలుగు నెలలు జీతాలు లేకుండా ఏమి తిని బతకాలని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు చేసిన శ్రమకు అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు వస్తున్న అందుకు కారకులైన కార్మికుల కడుపులు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక వర్గ పోరాటాలతో ప్రశ్నించాలని అన్నారు.




## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి, ఈబిసి, ఈ.డబ్ల్యూ.ఎస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత నిరుద్యోగ యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ/ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్-30, ఐ డి ఓ సి కాంప్లెక్స్, వి వెంకటాయపాలెం కార్యాలయం నందు సంప్రదించాలని జి. జ్యోతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వంట కార్మికుల సమస్యలను పరిష్కరించండి




## మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేత

## కార్మికులకు రూ.10,000 వేతనాన్ని అందజేయాలి

## ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్

**కూసుమంచి, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కూసుమంచి విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి మధ్యాహ్నం భోజన కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి మండల కృష్ణ కుమారి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం కొరకు ఈనెల 26 న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గుండె పంగు మల్లేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత 14 నెలల బిల్లు చెల్లించాలని, అలాగే 9.10 తరగతుల మెనూ మెనూ చార్జీలు ఇవ్వాలని, రాగి జావా తయారు చేయుటకు గ్యాస్ బిల్లు గత సంవత్సర కాలంగా ఇవ్వ లేదని, అలాగే 23 సంవత్సరం సీఎం బ్రేక్ఫాస్ట్ నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు నెలకు రూ.10వేల రూపా యల వేతనం ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. 12 నెలల కాలానికి వేతనం ఇవ్వాలని భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కంది నందిని, నాయకులు రాజుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

## హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఉరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టుల కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని




అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు మెరుగైన సేవలు

## విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా చారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని. ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్... ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. ప్రతి ఒక్క పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబి,స్తున్నామని అన్నారు. విద్యుత్ సరఫరాలో మరిం త నాణ్యతను మెరుగుపర చడానికి, వినియోగ దారుల సంతృప్తిని పెంచడంలో భాగంగా సైది అనగా వినియోగదారులకు ఎదురయ్యే సగటు అంతరాయ వ్యవధి, సైఫీ అనగా సగటు అంతరాయల సంఖ్యని విద్యుత్ అంతరాయాలకు కొలమానంగా తీర్చిద్దిదడం జరిగిందని తెలిపారు. సగటు వినియోగదారునికి కలిగే అంతరాయం, సగటున



వినియోగ దారునికి ఎన్ని సార్లు జరి గిన అంతరాయంపై రియల్ టైం డాటా ను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి అంతరాయాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరా యాలు కనిష్ట స్థాయికి తీసుకొచ్చామన్నారు . సైది, సైఫీ వలన ఉపయోగాలు సైది , సైఫీ గణాంకాల ద్వారా తరచుగా విద్యుత్ అంత రాయాలు జరిగే ఫీడర్ల పై దృష్టి సారించి మరల జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం. తద్వారా వినియో గదారులకు అంతరాయాలు తగ్గడం వేగంగా స్పందించటం: విద్యుత్ అంత రాయం వచ్చిన ప్పుడు తక్కువ సమయంలో గుర్తించి త్వరగా మరమ్మతులు చేపట్టడం .ఫాల్ట్ డిటెక్షన్, రియల్-టైమ్ మానిటరింగ్ ఎల్లపుడు చేయడం వలన విద్యుత్ అంతరాయాలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో దోహదప డుతుంది. విద్యుత్ అంతరాయాలు పైన కూలం కుషంగా విశ్లేషించడం వలన అంతరాయాలు జరగకుండా భవిషత్తులో వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించడానికి ముందుం డవచ్చు. వినియోగదారులకు నిరంతర , విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడానికి కట్టుబడి ఉన్నామని , విద్యుత్ అంతరాయాలను తగ్గించి, వినియోగదారులకు మరింత సేవలు మెరుగు పరిచే దిశగా ముందుకు వెళ్తున్నామని ఎస్ఈ స్పష్టం చేశారు .

# 26న మహిళలకు జాబ్ మేళా

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 26న బుధవారం ఉదయం 10.00 గంటలకు తనికెళ్ల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల (కేరాఫ్ లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, విజయవాడ లో పని చేసే విధంగా ఫాక్స్ కాన్, సెన్సా కోర్, ఆల్ఫా, భారత్ బయో టెక్, శిందర్, లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎలాన్సర్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ ఇన్ ఫౌండేషన్, సీతారం స్పిన్నర్స్ ప్రైవేటు లిమిటెడ్, జి ఎం.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, క్రీం స్టోన్ కంపెనీలలో పని చేయుటకు 18-30 సంవత్సరాల వయస్సు గల డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం దాదాపు 1370 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దానేలుకు ఆర్థిక సాయం అందించిన పాస్టర్ ఇశ్రాయేలు..



**తల్లాడ, మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం నారాయణపురం కోట దానియేలు కి ఆర్థిక సాయం అందించిన బ్రదర్ ఇశ్రాయేలు తల్లాడ మండలంలో అనాధ పిల్లలకు వికలాంగులకు ఎంతోమందికి సహాయం అందించిన పాస్టర్ ఇశ్రాయేలు. మంచి ఆరోగ్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తల్లాడ మండల ప్రజలు మనసున్న మహారాజు ఇశ్రాయేలు అలాంటి మంచి వ్యక్తికి ఆ దేవుడి దీవెనలు ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాం. ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మాట అందరూ చెబుతారు కానీ క్రియ జరిగించాలి తోటి మనుషులుగా మానవత్వం సాటుదాం. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# తేజవాత్ సైదులు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, మార్చి 24, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం తుమ్మలతండా వాసి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు.తేజావత్ సైదులు నాయక్ 89 సోమవారం ఉదయం.అనారోగ్య కారణంతో మరణించారని తెలుసుకొని వారి స్వగృహానికి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ బీమి రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులతో కలిసి స్వర్గీయ తేజవాత్ సైదులుపార్థివ దేహానికిపూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీను నాయక్, జూకురి గోపాలరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మచ్చా నాయక్, బానోత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కుంటలు కూడా నిండు కుండల్ని తలపించాయనీ అమే గుర్తుచేశారు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తే ఎండిపోయిన పొలాలు, అడుగంటిన కుంటలు, చెరువులు, కాలువలు దర్శనమిస్తున్నాయని ఎద్దేవా చేశారు.. రైతుల సంక్షేమం పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఏదైతే ప్రతిపాదించిన ప్రకారం ఖమ్మం జిల్లాకు సంబంధించి ఆరున్నర లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం కావాల్సి ఉండగా.. ఈప్రాజెక్టుపని సకాలంలో పూర్తి చేయక పోవడం వలన రైతులకు చాలా నష్టం కలుగుతుందని, ప్రతిసారి మార్చి నెల, అదేవిధంగా సెప్టెంబర్ నెలల్లో రైతులు ఇబ్బందికర పరిస్దితిని ఎదుర్కొంటున్నారని అమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం పట్లదృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, రైతులకు హక్కుగా రావాల్సిన నీటి వాటాను ఇవ్వాల్సిందేనని అమే ధ్వజమెత్తారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులకు మేలు చేయడంలో వైఫల్యం చెందుతున్నారని ఆమె ఆరోపించారు.. సాగు నీరు అందక పోవడంతో పేద గిరిజన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని అన్నారు. తన కేసీఆర్ హయాంలో దాదాపుగా 110 కిలోమీటర్ల కెనాల్ వర్క్ ని కంప్లీట్ చేయడం జరిగిందని, కానీ దానిని ఉపయోగించు కోవడంలో కూడా అలసత్వం చూపిస్తున్న అధికారులు ఒకసారి ఈరోజు రైతు సంక్షేమం కోసం ఆలోచన చేసి తాత్కాలికంగా ఆ కాలువ ద్వారా నీళ్లు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి డిమండ్ చేశారు.. అదేవిధంగా ములకలపల్లికి సంబంధించి రెండు మోటర్లు ట్రైల్ చేస్తామని చెప్పి స్వయంగా ఆ శాఖ మంత్రి చెప్పారని, నేటి వరకు పనులు చేయనే లేదని ప్రశ్నించారు.. అసమర్ధ కాంగ్రెస్ పాలన తీరు వల్ల భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతున్నాయని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం వుందని సూచించారు. పాలేరు రిజర్వాయర్ ద్వారా మిషన్ భగీరథలో దాదాపుగా 24/7 365 రోజులు దాదాపు రోజుకి 275 క్యూసెక్కుల నీటి సరఫరా చేయవలసిన అవసరం ఉందని, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో మంచినీటి కోసం ఈ నీటిని ఉపయోగిస్తున్నామని, కానీ ఇప్పుడు నీటీ లభ్యత కనిష్ఠ స్థాయిలో వుండటం వలన ఖమ్మం జిల్లాకే త్రాగు నీరు క్షేత్రస్థాయిలో లేకపోవడం అందరికీ తెలిసిందేనన్నారు. పనులు చేయడంలో నిద్రావస్త, టెండర్లు కమిషన్లలో ఉత్సుకత కనబరుస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్ల రైతాంగం కన్నెర్ర చేస్తుందని హెచ్చరించారు. స్థిరంగా ఉన్నటువంటి ఆయకట్టుకు కూడా నీరు అందించే అవకాశం లేకుండా పోతుందని, ఉమ్మడి రాష్ట్రంలో రైతాంగానికి నీటి వాటాలో జరిగిన ఇబ్బందులు మనందరికీ తెలుసునని, అన్నారు. త్రాగు సాగునీటి కొరతా లేకుండా ఉండేందుకు ముందు చూపుతోనే మా నేత ఆనాటి సీఎం కేసీఆర్ అటు కాళేశ్వరానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో.. ఇటు సీతారామ ప్రాజెక్టు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చుకుంటూ.. ఖమ్మం రైతాంగం సంతోషంగా ఉండాలని ఆలోచనతో ఆయన మానస పుత్రిక ఐన సీతారామ ప్రాజెక్ట్ ను ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు.. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్ కి మంచి పేరు వస్తుందనో, బీఆర్ఎస్ పార్టీకి క్రెడిట్ దక్కుతుందనో కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తున్న రేవంత్ సర్కార్ ప్రాజెక్టు లింక్ కెనాల్ పనులను పూర్తి చేయకుండా వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలు తాగిస్తుందని ఆరోపించారు. అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇక్కడ నీరు అందక పోగా ఆంధ్ర ప్రాంతానికి 35 వేల ఎకరాలకు మన నీరు అటు వృధాగా పోతుందనే సమాచారం వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపైన కూడా అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఏ ప్రాంత రైతులైన మా సోదర సమణులేనని, మా పట్ల వివక్షత లేదని అన్నారు. కానీ ప్రభుత్వమే నీటి కేటాయింపు పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతూ వివక్షకు గురిచేస్తూ రైతుల పట్ల విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆమె విమర్శించారు. వైరా ప్రాంతానికి కానీ వైరా కింద ఉన్నటువంటి పంట భూములకు న్యాయం చేయని విధంగా ఈ డిజైన్ ఉంద%అఱ%, మరిముఖ్యంగా రైతాంగం తరుపున మేము డిమాండ్ చేసేది రివైజ్డ్ బడ్జెట్ లో తమరు బడ్జెట్ ని పెంచి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమండ్ చేశారు. వైరా లింక్ కెనాల్ కి సంబంధించి 18 కిలోమీటర్లు మేరా వెనక్కి మళ్లింపు అసాధ్యం అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుంచి తిమ్మరావుపేట సమీపంలో హెడ్ రెగ్యులేటర్ వద్ద అనుసంధానం చేస్తే రైతులకు వియోగ కరంగా వుంటుందన్నారు. ఈ నిర్మాణాన్ని పున పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఐదుదారు కిలోమీటర్ల వ్యత్యాసంతో సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అమే డిమాండ్ చేశారు. తద్వారా ప్రజాధనాన్ని కూడా ఆదా చేసినట్లు అవుతుంది అమే వ్యాఖ్యానించారు. అనుభవం లేని వారే డిజైన్ చేస్తారని, వారే ప్రతిపాదిస్తారని ఆరోపించారు. అనుభవంలేని వారి చర్యల వల్ల అదనంగా ఎన్ని ఎకరాలకు సాగు నీరు లభిస్తుందనే ప్రశ్న తలెత్తుతుందని అనే ఆందోళన వ్యక్తం చేశారు. రివైజ్ చేసిన బడ్జెట్ ప్రకారం బడ్జెట్ కేటాయింపుల్లో జరుగుతున్న కేటాయింపుల ప్రకారం ఈ ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదని, ఈడిజైన్ మార్పు వల్ల ఏదైతే ముందుగా చెప్పినటువంటి వైరా నియోజకవర్గానికి కానీ అటు మొదలు నియోజకవర్గానికి కానీ కొంతమేరకు చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి గాని ఎక్కడా కూడా నీరు అందడం అనేది అసాధ్యం అన్నారు. ప్రజాదనాన్ని దుర్వినియోగం చేసర్ విధంగా ఒక ప్రాంతానికే ప్రాధాన్యతను ఇచ్చుకుంటూ సవతి తల్లి ప్రేమను వ్యక్త పరచడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతాంగమ%శీ%దరికి సమానంగా సాగు నీరు అందేవిధంగా చేసి అభివృద్ధి ఫలాల్ని సమానంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై బాధ్యత ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేసేందుకే పెండింగ్ పముల లింక్ కెనాల్ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని అన్నారు. ప్రత్యామ్నాయ%శీ%తొ పాలేరు జలాశయాన్ని నింపి తాగునీరు సాగునీరుకి ఇబ్బంది లేకుండా చూడాలి అని, 110 కిలోమీటర్ల కెనాల్ తవ్వి ఉంచారో అందుకు సంబంధించి తాత్కాలికంగా అయిన వాటర్ నింపి జూలూరుపాడు ఏన్కూరు, వైరా వరకు గల గిరిజన ప్రాంత పేద రైతులకు చెందిన పంట పొలాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు..

## జిల్లా స్థాయిలో మెరిసిన త్రివేణి విద్యార్థులు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఎస్ ఎస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ వారు నిర్వహించిన పోటీల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన 4వ తరగతి చదువుతున్న కె. సాయి శ్రీగిత్ %బఅనవతీ%-12 లెవెల్లో మొదటి బహుమతి, 3వ తరగతి చదువుతున్న వై. దేవ్యైష్యశ్రీ అండర్-10 లెవెల్లో మూడోవ బహుమతి సాధించారు. అదేవిధంగా ఇస్కాన్ నిర్వహించిన వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ బేస్డ్ ఆన్ భగవద్గీత కాంపిటీషన్ లో బి. తన్విక, 5వ తరగతి డిస్ట్రిక్ట్ 4వ తరగతి ప్లేస్, సిహెచ్ . పూజిత,4వ తరగతి క్లాస్, ఎం. కృష్ణతేజ 6వ తరగతి ఐఐటి స్కూల్ టాపర్స్ గా బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు మేమెంటో తో పాటుగా సర్టిఫికెట్ అందించడం జరిగింది. విజేతలైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.




## పేరువంచలో ఏమి జరుగుతుంది ?

**కల్లూరు, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** మండలంలో పేరువంచ గ్రామ పంచాయితీ లో ఈ మధ్య కాలం లో గుర్తు తెలియని వ్యక్తులు ఆగడాలు ఎక్కువయ్యాయని పేరువంచ గ్రామ పంచాయితీ ప్రజలు అంటున్నారు. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లు దొంగలించారు.అలాగే పంచాయితీ మోటార్ ఫ్యూజ్ బోర్డులు,మోటారు స్టార్టర్ లు,పంచాయతీ కార్యలయం లో చెట్లు నరకడం,సోమవారం మెయిన్ రోడ్డు వద్ద ఒక షాప్ పక్కన పచ్చ ని చెట్టు సుమారుగా 40 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న చెట్టుకు నిప్పు పెట్టిన ప్రాణం చూస్తుంటే ఇదంతా ఒకరే చేశారా? వేర్వేరు వ్యక్తులా అనే విషయం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.గుర్తు తెలియని వ్యక్తులు చెట్టు మండిపోతుంటే చూసినవారు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చెయ్యగా హుటా హుటిన వచ్చిన ఫైర్ సిబ్బంది చెట్టుకు అంటుకున్న మంటలు ఆర్పీ ప్రమాదం జరగకుండా నివారించ గలిగారు.వరసగా



ఇలాంటి సంఘటనలు జరగటానికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చల్లారి కుటుంబానికి మట్టా నివాళి

**సత్తుపల్లి, మార్చి24 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు చల్లారి వెంకటేశ్వరరావు వారి సతీమణి సక్కుబాయి ఇటీవల గుండెపోటుతో మరణించారు. సోమవారం ఆమె దశదినకర్మ కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి వ్యక్తం చేసి ధైర్యంగా ఉండాలని సూచనలు తెలియజేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,బేతిని శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గౌడ సంఘం సభ్యులు సమాజ సేవ చేయడం అభినందనీయం

## తెలంగాణా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి లింగయ్య గౌడ్








**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గౌడ సంఘం సభ్యులు సమాజ సేవ చేయడం అభినందనీయం అని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ అన్నారు. చింతపల్లి గౌడ సంఘం సభ్యులు ఇలాంటి ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. మండుతున్న ఎండలకు ప్రజలకు అధికంగా దాహం వేస్తుంది. అటువంటి వారిని దృష్టిలో ఖమ్మం - వరంగల్ ప్రధాన రహదారిలో ప్రయాణికుల సౌకర్యార్థం చింతపల్లి స్టేజి వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడు సైదులు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇంకా మంచి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. చింతపల్లి గౌడ సంఘం సభులను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. చలి వేంద్రాలు ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అంబల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఊర్మిళ గౌడ్, జిల్లా యూత్ కార్యదర్శి బొమ్మగానీ వంశీ గౌడ్, జిల్లా కార్య వర్గ సభ్యులు సూధగాని ఎల్లయ్య, మండల అధ్యక్షుడు అంబళ వెంకటనారాయణ, మండల కార్యదర్శి హనుమంతరావు, మండల ఉపాధ్యక్షుడు బొమ్మగానీ రమేష్, మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు మండల ఏడుకొండలు, నవీన్, ఉపాధ్యక్షుడు బొమ్మగా నీ రామకృష్ణ, జిల్లా నాయకులు గూడ బ్రహ్మం, చమకూరి పెంటయ్య, గ్రామ పెద్దలు మేకపోతుల చిన్న పరమైయ్య, బొమ్మగానీ నరసయ్య, సత్యం, వీరన్న, కుక్క వెంకన్న, కుక్క రామ్మూర్తి, హనుమంతరావు, మేకపోతుల నరేష్, బొమ్మగానీ వీరభద్రం, విఘ్నేష్, రాజలింగం, మండల రామారావు, రామకృష్ణ, రాజు, రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## డాక్టర్ బి వసుంధర

**తిరుమలాయపాలెం, మార్చి 24, ప్రజా జ్యోతి :** క్షయ వ్యాధి పట్ల ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సుబ్లేడ్ వైద్యాధికారి డాక్టర్ బి. వసుంధర డాక్టర్ బి శ్రీధర్ తెలిపారు సోమవారం తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ ప్రభుత్వ హెల్త్ సెంటర్లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని డాక్టర్ వసుంధర ఆధ్వర్యంలో సుబ్లేడు ప్రభుత్వ హెల్త్ సెంటర్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు వహించాలని క్షయ వ్యాధి అనేది అంత భయంకరమైన వ్యాధి ఏమి కాదని క్షయ వ్యాధి నివారణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకొని జాగ్రత్తలు పాటిస్తే క్షయవ్యాధిని నిర్మూలించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు మీకు సుబ్లేడు పరిధిలోని పలు గ్రామాలలో ఏ రకమైన వ్యాధులైన ప్రభుత్వ హాస్పిటల్స్ ద్వారా అన్ని విధాల కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ఇప్పుడు ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడా అన్ని రకాల మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ వైద్యశాలలను ఉపయోగించుకోవాలని ఏ రకమైన జబ్బులకైనా అన్ని రకాల వస్తువులు ఇప్పుడున్న ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియపరిచినారు పల్లె దావకానాలు ఇప్పుడు మెరుగైన వైద్యం అందించడంలో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలతో ముందులు ఉన్నాయని



అవి డెలివరీ కేసులైన, ప్రమాదకరమైన కేసులైన, ఎలాంటి వైద్యానికైనా పల్లె దవఖానాలు ప్రైవేటు హాస్పిటల్స్ దీటుగా ఇప్పుడు పనిచేస్తున్నాయని డాక్టర్ వసుంధర అన్నారు క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ నడుంబించాలని గ్రామ గ్రామాన క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించి ప్రభుత్వం ద్వారా వైద్యం చేయించుకొని స్వచ్ఛమైన ప్రజా జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి వసుంధర, డాక్టర్ బి శ్రీధర్, జి లింగమూర్తి, డి పద్మ, యు ఉమారాణి, ఉపేందర్, ఎన్ వసంత, ఇ రాణి, కె మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధిద, (ప్రజా జ్యోతి) :** మంగళవారం,ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి చెందిన తాళ్ళ.యాకయ్య యమున దంపతుల కుమార్తె తాళ్ళ.కృష్ణ తులసి రెండు నెలల పాప ఇటీవల తీవ్ర జ్వరం తో హాస్పిటల్ కి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది. కాగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్.అలాగే పాప ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఏళ్ల వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం. శశిరెడ్డి ,ఖమ్మం రూరల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తెల్లురి.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలి

## ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**సత్తుపల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరారు. జె.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి,జె.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్న ఉద్యోగులు నివసించుటకు యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సత్తుపల్లిలో సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ ఇప్పటివరకు కూడా కాలనీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని,సింగరేణిలో ఎక్కడ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి మరియు రవాణా సత్తుపల్లి నుండి జరుగుతున్నప్పటికీ ఉద్యోగుల కాలనీలో ఇప్పటివరకు కమ్యూనిటీ హాల్,స్విమ్మింగ్ పూల్, పార్క్,టెంపుల్,వాకింగ్ ట్రాక్ ,ఓపెన్ జిమ్,సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సత్తుపల్లిలో డిస్పెన్సరీని అన్ని సౌకర్యాలతో ఆధునికరించాలని, సింగరేణి సంస్థ లో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 4,500 ఉద్యోగుల కుటుంబాలు ఆధారపడి ఉన్నారని,వారి ఆరోగ్య విషయమై డిస్పెన్సరీలో సరిపడే విధంగా స్టాఫ్ ని నియమించాలని కోరారు. ప్రస్తుతం డిస్పెన్సరీ లో ఉన్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను ఇతర ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య,బ్రాంచ్ కమిటీ నాయకులు క్రాంతి కుమార్, నాగ ప్రకాష్,కాసర్ల సమ్మయ్య ,రామారావు ( ఫిట్ సెక్రెటరీ,జె.వి.ఆర్ ఓసి)బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ ,జె.వి.ఆర్ సి.హెచ్.పి)జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,ఐ వి రెడ్డి, రామచందర్,దావూద్, నరేందర్,రత్నాకర్,కలవల శ్రీనివాస్,పొట్టి కిరణ్, మురళి,వెంకటస్వామి, జనగామ శ్రీనివాస్,షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

**తిరుమలాయపాలెం, మార్చి 24, ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎండిఓ ఆఫీస్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా... తిరుమలాయపాలెం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గత వారం రోజులుగా గ్రామాల్లో సర్వే నిర్వహించి, ఆ యొక్క సర్వేలో తేలిన సమస్యలపై మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా మహా ప్రదర్శన నిర్మించారు. ప్రధానంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 130 మందికి ప్లాట్లు ఇచ్చారు కానీ స్థలాలు చూపెట్టకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ వాసులకు పొజిషన్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల హక్కుదారుల గా ఉండలేకపోతున్నారు, మండలంలో గోపాయగూడెంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పబ్లిక్, టాయిలెట్, ఎస్బిఐ బ్రాంచ్, మండల కేంద్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని, మండలంలో కొత్త ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు, 200 యూనిట్లు కరెంటు, 500 గ్యాస్ పథకం, ఇంటి స్థలం యొక్క సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ యొక్క ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొన ప్రసంగించారు బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలందరూ ఇండ్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తున్న కాలనీలు మంజూరు కావడం లేదని, చాలా కాలనీలలో ఇంటికొక పట్టా కప్పుకొని నివసించాల్సిన పరిస్థితి వచ్చిందని, భూమి సమస్యలు పట్టాలు గాక సమస్యలు పేరుకుపోయాయని మండల కేంద్రం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మండల కేంద్రం గా ఉన్నదని, మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ముందుగా డబల్ బెడ్ రూమ్ దగ్గర నుంచి భారీ ప్రదర్శనగా ఎండిఓ ఆఫీస్ వరకు నిర్వహించారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ పీవీ రామకృష్ణకు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, కొత్తపల్లి వెంకన్న, వశపొంగు వీరన్న, వేగినాటి మంగతాయి, దొండేటి సుగుణమ్మ, నెరుసుల వెంకటేష్, సోమపొంగు రాము, కొమ్ము వెంకన్న, తంగేళ్ల రమేష్, పుట్టల గురువయ్య, సిద్దుల వెంకన్న, గుండమల్ల ఉపేందర్, షేక్ ఖాసీం, సరోజన, ఉపేంద్ర, మద్దినేని శ్రీనివాస్, కోడి లింగయ్య, చాగంటి శ్రీను, రాంబాబు, ప్రభాకర్, పుసులూరి వీరభద్రం, గోపోజు రవి, పప్పుల ప్రసాద్, ఉపేందర్, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి విశ్వనాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిజేపి శ్రేణులు

**తిరుమలాయపాలెం, మార్చి 24, ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ దాచేపల్లి విశ్వనాథం సోమవారం మృతి చెందారు వారి పార్థివ దేహానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు , జిల్లా నాయకులు పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ అల్లిక అంజయ్య, సుదర్శన్ మిశ్రా , బొడ్డు ప్రసాద్ , నల్లగట్టు ప్రవీణ్ , ఉపేందర్ దాచేపల్లి విశ్వనాథం పార్దేవదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచారం కోసం వారు చేసిన కృషిని స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు సరుకుల పంపిణీ



**సత్తుపల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** పట్టణం లోని పేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ రంజాన్ పండుగ సందర్భంగా సోమ వారం నిత్యావసర సరుకులు నిరుపేద ముస్లింలకు రాజీవ్ కాలనీలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మున్వర్ ఖాన్ మాట్లాడుతూ అందరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని, పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రతి సంవత్సరం కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం పై నాకు చాలా ప్రేమ ఉందని, ఆలోచన విధానం చాలా బాగుందని,మంచి ప్రవర్తనతో అందరూ నడవాలని,ఉపవాస దీక్షలు నేను కూడా చేయాలనుకుంటున్నానని తెలియజేశారు.జనాబ్ నాయక్ రసూల్ ప్రతి ఒక్కరికి 250 రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,జామి మజీద్ సెక్రెటరీ కమల్ పాషా , జమాతే ఇస్లామి హిందూ ఉపాధ్యక్షులు అమిర్ జానీ, సమీ, జానీ, భాషా,షరీఫ్ పాల్గొన్నారు.

# సార్‌కు.. థ్యాంక్యూ.

(మొదటి పేజీ తరువాయి..)

తుర్కగూడెం గ్రామాలకు వెళ్లేందుకు అనేక అవస్థలు పడవలసి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, సంబంధిత అధికారులతో సర్వే చేయించి అంచనా వ్యయం వివరాలు త్వరగా అందించాలని అదేశించారు.వెంటనే సంబంధిత అధికారులు నెలరోజుల లోపు సర్వే చేసి నివేదిక అందజేసిందే తడువుగా సంబంధిత గ్రామాలకు సుమారు 7 కిలోమీటర్ల దూరం గల రోడ్లకు సుమారు రూ.9 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. మా గ్రామలపై ప్రతేక శ్రద్ధ తీసుకొని రోడ్లను మంజూరు చేయటంలో శ్రద్ధ వహించిన తుంబూరు దయాకర్ రెడ్డిని గ్రామస్థులతో సోమవారం ఖమ్మంలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు మల్లీడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల రవణమ్మ వెంకన్న,తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున నాయకులు చీమలదారి రాములు, కొండా యాదగిరి, అంబాల నర్సయ్య,చీమల దారి సీతారాములు, మద్దినేని అశోక్, మద్దినేని వెంకన్న, ఇద్దగాని కృష్ణ, అంబాల నర్సయ్య, రాయపూడి ఉపేందర్,అంబాల వల్లెక్కి,కొండ నాగేశ్వరావు,కుక్క బతుకయ్య, వెంకన్న,ఉపేందర్, బత్తుల రాములు, చీమలదారి వెంకన్న, ఐతగాని రామలింగం, అంబాల వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎందుకు ఈ పరీక్ష ?

అర్చకుడి కోసం పడిగాపులు
వాహన పూజకు కనిపించని అర్చకులు
ఏళ్ళతరబడి అడుగుతున్న భక్తులు..

పరిష్కారం కానీ సమస్య
ఓ వ్యక్తి గుప్పిట్లో దేవాలయం..?
పాలకమండలి మాట పట్టించుకోనేనా..?

**కూసుమంచి, మార్చి 24, (ప్రజా జ్యోతి) :** దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదంటా..? ఇది పెద్దలు చెబుతున్న మాట. అచ్చు అద్దు గుద్దినట్లు గా సోమవారం శివాలయంలో ఓ సంఘటన జరిగింది. పూజ కోసం వచ్చిన ఓ భక్తుడికి దేవుడు వరమిచ్చినప్పటికి పూజారి వరమివ్వలేదు. శివాలయంలో ఒక్క పూజారి ఉండటం. సహా పూజారి లేకపోవడంతో భక్తులకు గ్రహపాటు తప్పడం లేదు. అభిషేకాలు చేసుకోవాలన్న.. వాహన పూజలు చేయాలన్న మరో పూజారి అవసరం కానీ. దేవాలయ ప్రధాన అర్చకుడు ఒక్కరే ఉండటంతో వాహన పూజకు, అభిషేక పూజలకు వచ్చే భక్తులు గంటల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సమస్య ఒక్క రోజుదో..? నెల రోజులదో కాదు. ఏళ్ళ తరబడి కొనసాగుతున్న సమస్య. అధికారులు, చైర్మన్లు వస్తున్నారు. పోతున్నారు. సమస్యను భక్తులు అడుగుతూనే ఉన్నారు. వదిలేస్తూనే ఉన్నారు. ఏళ్ళ తరబడి కొనసాగుతున్న ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడు. సమస్యకు పరిష్కారానికి అడ్డుపడేదేవరు..? అడ్డుగా నిలిచేదేవ్వరు..? కూసుమంచి శివాలయం కు సహా అర్చకుడి గ్రహణం వీడదా..? ఒక్కరి కోసం. ఇంకెన్నాళ్ళు ఈ సమస్య పరిష్కారం కాకుండా ఉండాలంటూ భక్తులు ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది. స్థానికులు ఆరోపిస్తున్న పట్టించుకుని అధికారులు, పాలక సభ్యుల మోర అయినా వింటారా..? కూసుమంచి శివాలయం వద్ద ఏం జరుగుతుంది..? పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయం కూసుమంచి గణపేశ్వరాలయం. ఆసియా ఖండంలోనే అత్యంత పెద్ద శివలింగం ఇక్కడి ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న శివాలయం ఖ్యాతి కొన్ని పరిస్థితుల కారణంగా, అనాలోచిత నిర్ణయాల వల్ల అభాసుపాలవుతుంది. అందుకు తార్కాణం సోమలవారం జరిగిన సంఘటన ప్రత్యక్ష సాక్ష్యం. కూసుమంచి మండల పరిసర గ్రామం నుంచి ఓ భక్తుడు నూతన ద్విచక్రవాహనం కొనుగోలు చేసి, తనకు అత్యంత ప్రీతిపాత్రమైన శివుని సన్నిధిలో వాహన పూజ చేయించుకుందామని ఎంతో కోరికతో సతిసమేతంగా పొద్దుపొద్దునే వచ్చాడు. అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకున్నాడు. దేవాలయం పైనా గర్భగుడిలో ఉన్న పూజారిని కలిసి వాహన పూజ ఉంది అని చెప్పాడు.. బయటకు వచ్చిన ఆ భక్తుడికి సుమారు మూడుగంటలు నిరీక్షణ తప్పలేదు.

**ఒక్కడే పూజారి కావడంతో ఆ పూజకు ఆలస్యం**

కూసుమంచి శివాలయం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ప్రతి ఏడాది భక్తులు పెరుగుతున్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం వందలాది మంది



భక్తులు ఆలయంకు వస్తుంటారు. అయితే ఎంతో ప్రాముఖ్యత కల్గిన కూసుమంచి శివాలయంలో ఎన్నో ఏళ్ళ నుంచి ఒక్క పూజారి మాత్రమే ఉన్నాడు. వేలాది మంది వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అర్చకు లు అవసరం.. ఆలయ ఆవరణంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మరో అర్చకుడు ఉన్నప్పటికి ఆయన టెంపర్వరీ మాత్రమే.. ఆయన శివాలయం ఎదుట వాహన పూజలు కానీ, అర్చన, అభిషేకం చేయకూడదు. ఎంత మంది భక్తులు వచ్చిన, ఎన్ని వాహనాలు పూజ కోసం వచ్చిన గర్భగుడిలో ఉండే పూజారి మాత్రమే చూసుకోవాలి. అందుకే భక్తులకు వెయిటింగ్ తప్పడం లేదు. ఇట్లాంటి పరిస్థితి రాకుం డా ఉండాలనే ప్రధాన అర్చకునికి సహాయంగా మరో అర్చకున్ని ఏర్పాటు చేయాలని పాలక మండలి సభ్యులు, గ్రామప్రజలు సమావేశాలలో విన్నవించినా ఆలయ దేవాదాయశాఖ పట్టించుకోవడం లేదు. గత పాలక మండలిలు, ప్రస్తుతం పాలక మండలి మరో ఇద్దరు అర్చకుల కోసం ప్రతిపాదన చేస్తున్న పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

**ఇష్టారాజ్యంగా ఈవో తీరు..**
**పాలక సభ్యులు చెప్పిన వినరా..?**

కూసుమంచి శివాలయంలో మరో సహాయక అర్చకులు కావాలని ప్రస్తుత పాలక మండలి సభ్యులు ప్రతిపాదన చేశారు. గత పాలక సభ్యులు కూడా ప్రతిపాదన చేశారు. కానీ సహాయ అర్చకుడికి నోటిఫికేషన్ రావడం లేదు. ఈ విషయం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలకమండలి సభ్యులు చెప్పినా, గ్రామస్తులు ఇబ్బందిని తనకు వివరించినా దేవాదాయశాఖ పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు భక్తుల మనోభావాలను కించపరుస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాకుండా ఈ విషయం దేవాదాయ శాఖ ఖమ్మంజిల్లా అసిస్టెంట్ కమీషనర్ కు, ఫిర్యాదు చేయనున్నట్లు భక్తులు, గ్రామస్తులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**ఇన్నేళ్ళుగా అడ్డుపడేదేవరు..?**

కూసుమంచి శివాలయం కు ఏడాదికేడాది భక్తులు వందల సంఖ్యలో పెరుగుతున్నారు. సహాయ అర్చకుల అవసరం ఎంతైనా ఉంది. పాలక సభ్యులు, భక్తులు ప్రతిపాదనలు చేస్తున్నారు. అయినప్పటికి ఆ సమస్యకు పరిష్కారం కావడం లేదు. దానికి కారణం ఏంటనేది స్థానికులకు కొందరికి తెలుసని భక్తులు చెబుతున్నారు. కూసుమంచి గ్రామానికి చెందిన సమాజంలోని నాల్గు స్థంబాల్లో ఒక్కడైనా ఓ వ్యక్తి అండదండలతోనే ఈ పోస్టు భర్తీ కావడం లేదనే ఆరోపణలున్నాయి. తన కుటుంబంలో ఒకర్ని ఆ పోస్టుకు భర్తి చేయాలనే ఆలోచనతో ఇన్నేళ్ళ పాటు ఈ పోస్టును నియమించకుండా అడ్డుపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడిప్పుడే శిక్షణలో ఉన్న తన స్వంత మనిషి కోసం ఈ సహాయక పోస్టును భర్తి చేయకుండా జాప్యం చేయిస్తున్నారనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా దేవాదాయశాఖ అధికారులు కూడా తాను చెప్పినట్టుగా తాను తానా అంటే తందానా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు కానీ, పాలక మండలి సభ్యులు కానీ భక్తు బాధను అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని, సహాయక అర్చకులను నియమించాలని భక్తులు కోరుతున్నారు. చూద్దాం.. మరీ ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందా..? ఎప్పటి పాటలాగే ఉంటుందా..?